## ఘనంగా వైఎస్ఆర్ 15వ వర్ధంతి వేడుకలు..

**గద్వాల,సెప్టెంబర్2, ప్రభాతవార్త:**సోమవారం మల్దకల్ మండల కేంద్రంలో డాక్టర్ వైయస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని మల్దకల్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా వైఎస్ఆర్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అమరవాయి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీని,నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని వైయస్సార్‌ని ప్రశంసించారు. అలాగే పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, పెద్దొడ్డి రామకృష్ణ మాట్లాడుతూ పేదలను ఆదుకొని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వైఎస్ఆర్ ప్రశంసించడం జరి గింది. అలాగే ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి రాముడు, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, మాజీ ఎంపీపీ గోవిందు, మాజీ ఉపసర్పంచ్ మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుర్ర నాగన్న, జయనందం, తుర్కంబై తిమ్మప్ప, యూత్ కాంగ్రెస్ నాయకులు, బాలు, రాజశేఖర్, లక్ష్మి నారాయణ, బోస్క్య రాజు, దానెల్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సరిత

**గద్వాల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** పట్టణంలోని దౌదర్ పల్లిలో సేల్ టవర్ కోసం భూమిలో ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్ల షాట్ సర్క్యూట్‌తో చాకలి రాముడు కి చెందిన ఎద్దు, కుర్వ జగదీష్ కి చెందిన మేక విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఆదుకోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన సేల్ టవర్ మజమన్యంపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సరిత ఆదేశించారు. పశు వైద్య అధికారులు, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని పంచనామ నిర్వహించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మృతి చెందిన ఎద్దును పరిశీలిస్తున్న మాజీ చైర్మన్ సరిత

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ చైర్మన్

**ఆత్మకూర్ సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** గడచిన మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఆత్మకూర్ పట్టణ ప్రజలు పరిసర గ్రామాల అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూర్ మున్సి పల్ చైర్మ పర్సర్ గాయత్రి రవికుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రోజు ఆమె ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ గడచిన రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో ఆత్మకూరులోని ప్రభుత్వాసుపత్రిలోకి వరద నీరు చేరి రోగులకు ఇక్కట్లు కలిగించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన నీటిని తొలిగించే ఏర్పాటు చేశామని పట్టణంలోని ప్రధాన వీధుల్లో సైతం చేరిన భరత నీటిని ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది సహసహాకారాలతో బయటకు పంపించేఏర్పాటు చేస్తున్నామని వివరించారు.పట్టణంలోని శ్రీనివాస్‌కాలనీ సంజయ్‌కాలనీ వాల్మీకినగర్ వడ్డవీధి తదితర కాలనీలలో ప్రధానమైన ఇండ్లు ఉన్న నేపథ్యంలో ప్రజలు అధికారులకు సహకరించి బయటకు వెళ్లేందుకు సిద్ధపడాలని ఆమె సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోరడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండకూడదని ఇందుకుగాను మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ చైర్ పర్సన్ కమిషనర్ తదితరులు చేసిన సూచనలు గమనించి పాలకవర్గానికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.


గాయత్రీ రవికుమార్

## రైతులకు సాగునీరు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

### మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి

**అమరచింత సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** రైతులకు సాగునీరు ఇవ్వడమే ప్రబుత్వం ముందుకెళుతుందని మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అమరచింత పెద్ద చెరువు నుండి అలుగు పారడంతో సోమవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్‌తో కలిసి పెద్ద చెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరచింత పెద్ద చెరువుకు భూత్పూర్ రిజర్వాయర్ నుండి నీరు విడుదల చేశామని అలాగే చెరువు కింద రైతులు ఎలాంటి రాగాద్వేషాలు లేకుండా కలిసికట్టుగా సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన రైతులను కోరారు. అమరచింత పెద్ద చెరువు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోసిరి గారి విష్ణు ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మనుమంతు నాయక్ ,కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు ప్రకాశం శ్యామ్ బీసి రెడ్డి పోతు శ్రీధర్ ,లక్ష్మీకాంతరెడ్డి ,తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.


అమరచింత పెద్ద చెరువలో
పూజలు చేస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## అధికారుల నిర్లక్ష్యంతోనే భీమా కాల్వకు గండి

### ఏఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి..

**వీపనగండ్ల సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** భీమా అధికారుల నిర్లక్ష్యం వల్లే కల్వరాల వీపనగండ్ల మధ్య భీమా కాల్వకు గండి పడిందని, దాన్ని వెంటనే పూడ్చి రైతులకు సాగునీరు అందించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ సభ్యులతో కలిసి గండిపడిన ప్రదేశాన్ని సోమవారం నాడు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాల్వలో 15కిలోమీటర్ల దూరం ఇసుక మేట జమ్ము కారణంగానే ప్రవాహం ముందుకు వెళ్లలేక కాల్వ గండి పడిందన్నారు. వేసవిలో ఇసుకమేట, జమ్మూ తొలగించి బలహీనంగా ఉన్న కాల్వకట్టలను బాగు చేసి ఉంటే గండిపడేది కాదన్నారు. గతంలో ప్రస్తుతం గండిపడ్డ విషయాన్ని గుర్తించి ముందు .జాగ్రత్త చర్యలు చేపట్టే ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదన్నారు. గండి వల్ల నీళ్లు ముందుకు వెళ్లే పరిస్థితి లేదని, ప్రస్తుతం రైతులు వరినారులు వేసుకున్నారని, నీళ్లు లేకపోతే పంటలు ఎండుతాయన్నారు. తక్షణం గండిన పూడ్చి , కాలువలో మట్టి, ఇసుకమేట, జమ్మును తొలిగించాలన్నారు. పంటలకు నీరు అందక నష్టం జరిగితే భీమా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అధికారులు వెంటనే కాలువ గండి పూడ్చివేతకు చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతులను సమీకరించి రాస్తారోకో చేపడతామని హెచ్చరించారు.గండి కారణంగా దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. నాయకులు ఎత్తం విష్ణు, బాలయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



## కొండచిలువను కాపాడిన సీఐ శివకుమార్

**ఆత్మకూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** మన కేంద్రమైన ఆత్మకూరు పట్టణ సమీపంలోని రైతు వ్యవసాయ పొలం లో సోమవారం రోజు పశువులకు చుట్టుకుని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న కొండచిలువను ఆత్మకూరు సిఐ శివకుమార్ చాకచక్యం గా వ్యవహరించి కొండచిలువ ప్రాణాలను కాపాడారు. పట్టణ సమీపంలో ని రైతు రాము వ్యవసాయ పొలంలో బావిలో చేపల వేటకు వెళ్లకుండా ఇనుప చూపులు ఏర్పాటు చేయడంతో భారీ వర్షాలు నేపథ్యంలో కొండచిలువ రైతు రాము వ్యవసాయ పొలం దగ్గరకు వచ్చి పశువులకు చుట్టుకుని మహాప్రయస్థితిలో కొట్టుమిట్టాడుతుండగా తక్షణమే ఆత్మకూర్ సమాచారం అందించారు. స్పందించిన సీఐ శివకుమార్ స్నేక్ సొసైటీ సభ్యులు వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన కృష్ణ సాగర్ కు సమాచారం అందించగా హుటాహుటిన తరలివచ్చి కొండచిలువను రక్షించి అటవీ ప్రాంతంలో వదిలారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కేవలం మనుషుల ప్రాణలే కాకుండా అడవి జంతువుల ప్రాణాలను కూడా కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేందర్, బాలేశ్వర్ రెడ్డి తదితరులతో పాటుగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కోయిల్‌సాగర్ 4 షెటర్లు ఎత్తివేత..

### -తగ్గని కోయిలకొండ,అంకిళ్ల వాగులు ఉధృతి -31.6 ఫీట్లకు చేరిన నీటి మట్టం

**దేవరకద్ర,సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ ప్రాజెక్టు 4 షెటర్లను సోమవారం కూడ ఎత్తివేసి దిగువకు నీటిని వదిలారు. ప్రాజెక్టులోకి పెద్దఎత్తున నీరు వచ్చి చేరడంతో ఈ నెల 1న 11 షెట్టర్లను ఎత్తివేసి నీటిని దిగువకు వదిలారు.ప్రాజెక్టులో నీటి స్థోమత కాస్త తగ్గడంతో కేవలం 4 షెట్ట ర్లను తెరచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ స్థోమత 32.5ఫీట్లకు ఉండగా, ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవడం తగ్గడంతో నీటి స్థోమత 31.6 ఫీట్లకు తగ్గింది. ప్రాజెక్టు షెట్టర్లను ఒక్కొక్కటి ఫీటు చొప్పున తెరచి నీటిని దిగువకు వదిలా రు. ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతుండటంతో కోయిల్‌సాగర్ వాగు పరిసర గ్రామాలకు చెందిన రైతులు అప్రమత్తంగా ఉండాలని అదికా రులు సూచిస్తున్నారు. వాగువద్దకు వెళ్ళకూడదని హెచ్చరిస్తున్నారు. కోయిల్‌సాగర్‌లోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరడంతో కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది.ఎటు చూసిన ప్రాజెక్టు వద్ద కనుచూపుమేర నీరే కనిపిస్తుంది. దీంతో కోయిల్‌సా గర్‌కు జలకళ వచ్చింది.ప్రాజెక్టు షెట్టర్లు తెరచిన విషయం తెలు సుకొన్న పర్యాట కులు వివిధ ప్రాంతాలనుండి కోయిల్‌సాగర్‌ను చూడటానికి వస్తున్నారు. కోయిల్‌సాగర్‌లోని వచ్చి చేరే కోయిల కొండ,అంకిళ్ల వాగులు ఉధృతి సోమవారం కాస్త తగ్గింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో వాటి ద్వారా నీరు అధిక మొత్తంలో కోయిల్‌సాగర్‌లోకి వచ్చి చేరడం ప్రారంభమైంది. దీంతో వెంబడే ప్రాజెక్టులో నీరు పెరిగింది.ప్రాజెక్టు వద్ద సంబం దిత అధికారులు,పోలీసులు అన్ని భద్రల ఏర్పాట్లు చేశారు.కోయిల్ సాగర్ షెటర్లు తెరువడంతో ప్రాజెక్టు వాగుపై నిర్మించిన బండర్‌పల్లి వాగుతో పాటు 4 చెక్ డ్యాంలు ఒక్కసారిగా అలుగులు పారుతునే ఉన్నాయి. బండర్‌పల్లితో పాటు గూరకొండ,పెద్దరాజమూర్, చిన్నరాజమూర్, బస్వాపూర్‌ల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌డ్యాంలు జలకలను సంతరించుకొన్నాయి. దీంతో కోయిల్‌సాగర్ వాగు పరి సర గ్రామలకు చెందిన రైతులు,ప్రజలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు.


కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్లను తెరచిన దృశ్యం

## మాజీ ఎంపీ మంద జగన్నాథంను కలిసిన మంద కృష్ణ మాదిగ

### పోరాటానికి అండగా నిలిచిన మంద జగన్నాథంకు కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ మాదిగ

**ఇటిక్యాల సెప్టెంబర్2, ప్రభాతవార్త:** మాజీ ఎంపీ మంద జగన్నాథం ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మర్యాద పూర్వకంగా కలిసి ఎస్సీ వర్గీకరణ కోసం అండగా నిలిచిన మాజీ ఎంపీ మంద జగన్నాథంకు మందకృష్ణ మాదిగ ప్రత్యేక కృతజ్ఞతల తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ప్రత్యేక మేధావి, విద్య, ఉద్యోగ,సంక్షేమ, రాజకీయ రంగాల్లో జరుగుతున్న అన్యాయ్యాన్ని జాతికి తెలియజేసి దాని పరిష్కారానికి ఎస్సీ వర్గీకరణ చేయాలని అరుంధతియ ఆది జాంమవ సంఘం నుండి ప్రయాత్నాలు ,చేసిన మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నేత మంద జగన్నాథం ను ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద జగన్నాథం ప్రభుత్వ వైద్యులుగా సేవలు అందిస్తూనే సీనియర్ ఐఎఎస్ అధికారి అయిన వెంకటస్వామి తో కలిసి ఎస్సీ వర్గీకరణ సాధన కోసం కృషి చేశారని. వారికున్న శక్తి మేరకు జాతిని చైతన్యం చేసి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటానికి మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిందని మాజీ ఎంపీ మంద జగన్నాథం గుర్తు చేశారు. ప్రస్తుతం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణను సాధిం చిన సందర్భంగా మొదటి తరం మేధావి వర్గీకరణకు అండగా నిలిచిన ఆయనను గౌరవప్రదంగా మంద కృష్ణ మాదిగ కలిశారు. అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మంద శ్రీనాథ్ మంద కృష్ణను కలిసి మాదిగలకు చేస్తున్న వర్గీకరణ పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ మంద కృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.


మాజీ ఎంపీ మంద జగన్నాథంను కలిసిన
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ

## ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు, మైక్‌సెట్ వితరణ..

### దాతను సన్మానించిన మండల ఎంఈఓ, ఎంపీడీఓ

**వంగూరు, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:**వంగూరు మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేష్ తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రూ. 40వేలు విలువ చేసే డబుల్ డెస్క్ బెంచీలు, మైక్‌సెట్‌ను సోమవారం అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేష్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించి పాఠశాలకు బెంచీలు, మైక్‌సెట్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ నాయక్, ఎంపీడీఓ విజయభాస్కర్‌తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం దాత ఎడ్ల మల్లేష్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం దాత ఎడ్ల మల్లేష్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం పాటు పడుతానని, గ్రామంలో ఉన్న పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించేందుకు తన వంతుగా సహాయాన్ని అందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తోడ్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సిరెడ్డి, జీఎంహెచ్ఎం మురళిమోహన్, తిరుపతిరెడ్డి, హెచ్ఎం ఫిరోజ్, ఉపాధ్యాయులు భాస్కర్, చిన్నయ్య, రాజేందర్, సాయిరమేష్, నాగభూషణం తదితరులు ఉన్నారు.


దాత ఎడ్ల మల్లేష్‌ను సన్మానిస్తున్న అధికారులు

## బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది :మక్తల్ ఎమ్మెల్యే

**అమరచింత సెప్టెంబర్2 ప్రభాతవార్త:**గత రెండురోజులుగా పడుతున్న భారీ వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వము అండగా ఉంటుందని మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో భారీ వర్షాలకు పడిపోయిన ఇండ్లను ఆయా వీధిలలో పర్యటించి పరిశీలించారు. వర్షాలకు పడిపోయిన ఇండ్ల కుటుంబాలను రెవెన్యూ అధికారులు పరిశీలించి పంచనామా చేసి నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులకు ఆదేశించారు. అలాగే ఆయా వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం కోసం వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అమరచింత పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆటోచాంద్, సమ్మద్ ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను పరమర్శించారు. అలాగే అమరచింత పట్టణంలోని రాంనగర్ కాలనీకి చెందిన బోయ చిరంజీవి మరణించారు. మృతదేహానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాల వేశారు. అనంతరం ఎమ్మెల్యే అంత్యక్రియలకు 10,000 వేలు ఆర్థిక సహాయం కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి గారి విష్ణు ,ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతు నాయక్ ,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ప్రకాశం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


అమరచింతలో వర్షానికి పడిపోయిన
ఇండ్లను పరిశీలిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## రైతు గుండెల్లో నిలిచిన దేవుడు వైయస్ఆర్

**కొత్తకోట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** రైతు గుండెల్లో నిలిచిన మహానేత మాజీ ముఖ్యమంత్రి దివంగత వైస్ రాజశేఖర్‌రెడ్డి అని పాలమూరు ప్రాజెక్టులు అయన పుణ్యమే అని మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మండల అధ్యక్షులు బిమపల్లి, రైతు సంగం జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను అన్నారు. సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.పేదవాడి, రైతుల ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించి జలమయంతో సాగునీటి ప్రాజెక్టులను విస్తరించి కోటి ఎంకాల సాగుభూమితో అన్నపూర్ణగా విరాజిల్లాలని పట్టుదలతో కృషి చేసారు. అదే విధంగా రైతులకు ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేయడం, పీకల లోతు అప్పుల్లో మునిగి ఉన్న రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ , చేసి రుణ విముక్తి కలిగించారు. పేదరికం లోపంతో గుండె జబ్బుల బారిన పడిన నిరుపేదలకు ఆరోగ్యశ్రీతో ఖరిదైన వైద్యాన్ని అందించారు. 108 ద్వారా అత్యవసర అంబులెన్సు వాహనాలను అందుబాటులోకి తెచ్చారన్నారు. విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య కోసం ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ముస్లిమ్ మైనారిటి విద్యార్థులకు 4శాతం రిజర్వేషన్లతో ఇంజనీరింగ్ విద్యను అందించారని తెలిపారు.దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో బీడు పడ్డ పాలమూరు రైతన్న పొలాలకు సాగునీటి ప్రాజెక్టులు అయినా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం,బీమా ఎత్తిపోతల పథకం,నెట్టెంపాడు ప్రాజెక్టు,కోయిలసాగర్ ప్రాజెక్టులు నిర్మించి పాలమూరు రైతన్నలకు 8 లక్షల ఎకరాల ఆయకట్టు పొలాలకు సాగునీరు అందించిన దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యమే నేడు పాలమూరులో ప్రాజెక్టులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పి జె బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ బాలనారాయణ, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ఎన్ జే బోయేజ్, పి కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, సాయిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామచంద్రయ్య, జెసిపి రాములు, బాదం వెంకటేశ్వర్లు, మాజీ వార్డు మెంబర్స్ గంగు బాల్ రెడ్డి, జే సుభాష్, పి మోహన్ రెడ్డి, పి రవీందర్ రెడ్డి, గుంత రమణ, లక్ష్మయ్య యాదవ్, నరసింహయ్య శెట్టి, సాయిలు యాదవ్, ఎండి ముజీబ్, అంజన్న యాదవ్, ఎండి తయాబ్, జెకె రాజు, పి శంకర్ యాదవ్, భాస్కర్ యాదవ్, ఎండి మతిన్ , ఎండి షాకీర్, మొద్దు నవీన్ రెడ్డి, శ్రీనివాసులు, రాములు యాదవ్, ముంత బాలరాజ్, ముంత సాయిల్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.


వైస్ వర్ధంతి జరుపుకుంటున్న నాయకులు

## ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూస్తాం : ఎమ్మెల్యే జీఎంఆర్

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూస్తామని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం వడ్డెమాన్, సీతారాంపేట సమీపంలోని మన్నెవాగు వరద నీరు పోటెత్తడంతో రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోవడంతో ఆ ప్రాంతాలను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. రాబోయే రోజుల్లో వర్షాల వల్ల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా హై లెవల్ వంతెన నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఉంద్యాల గ్రామంలో కోయిల్‌సాగర్ పాటు కాలువకు ఆదివారం వరద నీరు పోటెత్తడంతో సమీప ఇండ్లలోకి నీరు చేరుకుంది. దీని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే జీఎంఆర్ కాలువను సమీప ఇళ్లను పరిశీలించారు. వరదలు, వర్షాల వల్ల ఎవరైనా ఇల్లు కోల్పోతే అట్టి వారిని రెవెన్యూ అధికారులు గుర్తించి నివేదిక తయారు చేయాలని తహసిల్దార్ కృష్ణయ్యకు ఆదేశించారు. వర్షాల వల్ల ఇల్లు కూలిపోయిన బాధితులకు సురక్షితమైన ప్రాంతాల్లో నివాసం ఉంచుతూ వారికి నిత్యావసర వస్తువులు అందజేయాలని తహసిల్దార్‌కు సూచించారు. వర్షాల వల్ల కాలువ నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మండల ప్రజలు వర్షాల నుంచి అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు ఉన్నారు.

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన బీటి రోడ్డును పరిశీలించిన అధికారులు

**పెబ్బేరు సెప్టెంబర్ 2 ప్రభావార్త :** పెబ్బేరు మండల పరిధిలోనిగల రాంపూర్ పుస్కార ఘాట్ రోడ్డు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా దెబ్బతిని కొట్టుకుపోవడం జరిగింది. ఈ రోడ్డును వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు పిఆర్ డిపార్ట్‌మెంట్ డిఈ బండారి శ్రీనివాస్, ఏఈ కార్తిక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు సత్యానారాయణ రెడ్డి, భగవంతు నాయుడు, బాలరాజు, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## తుఫానుతో చెరువులు,కుంటలకు జలకళ


నిండిన దేవరకద్ర పెద్దచెరువు

**దేవరకద్ర,సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగండం ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి దేవరకద్ర,కౌకుంట్ల మండాలల్లోని చెరువులు,కుంటలకు జలకళ వచ్చింది.వర్షాకాలం ప్రారంభం అయిదంటే ఇంత పెద్దవర్షం కురవడం ఇదే మొదటిసారి.ఎడతెరపిలేని వర్షంతో మండలంలోని అన్ని గ్రామాలలోని చెరువులు,కుంటలు నిండాయి.కురిసిన వర్షం కారణంగా దేవరకద్ర పెద్దచెరువు అలుగుపారింది.అలాగే స్థానిక చాకిరేవు పొంగి పొర్లింది.కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి వద్ద వాగుకూడ పారింది.బస్వాయపల్లి,దోకూర్ తదితర చెరువులు కూడ నిండాయి.కోడూర్ చెక్‌డ్యాం అలుగుపారి ంది.కురిసిన వర్షానికి మండలంలోని చెరువులు,కుంటలు దాదాపుగా అలుగులు పారాయి.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి


చెక్కుల పంపిణి చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**పెబ్బేరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు.లబ్ధిదారులు మహేశ్వరి,నాగలక్ష్మమ్మ, నీలమ్మ, మన్నేమ్మ, చెన్నయ్యలకు చెక్కులు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో మాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ అధ్యక్షతన గ్రామ అధ్యక్షులు రంగన్న,శివ,బోయరాముడు,ఉమేష్,గౌడ్,రామన్ గౌడ్, బోరింగ్ శ్రీను, బక్కన్న, సతీష్ గ్రామ నాయకులు పెద్దలు పాల్గొని చెక్కులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇలాంటి చెక్కులు తీసుకోవాలి.అంటే వనపర్తిదాకా వెళ్ళి ఎంతో ఇబ్బందులకుగురి అయ్యేవాళ్ళమని ఈప్రజా ప్రభుత్వంలో ఇలాంటి చెక్కులు ప్రజల వద్దకే రావడం ఎంతో మంచి పరిణామం అని తెలియజేస్తూ ఎమ్మెల్యే మేఘారెడ్డికి ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## నష్ట పరిహారం ఇప్పించాలని వినతి


కొట్టుకుపోయిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఏఈఓ పవన్ కళ్యాణ్

**ఖిల్లాఘణపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంటలు వర్షపు నీటితో మునిగిపోయి కొతకు గురయ్యాయని వరి పత్తి జొన్న చేలలో వర్షం రైతులు తెలిపారు. మరి కొన్ని గ్రామాలలో చెరువలు కుంటలకు ఆనుకొని ఉన్న పొలాల్లో వర్షం నీటితో మునిగిపోయాయని పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదేకోవాలని మలికిమియాన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు నారాయణ ,జనార్దన్ ,తహశీల్దార్ పాండు నాయక్ ,వ్యవసాయ అధికారి మల్లయ్య లకు వినతి పత్రం అందజేశారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఖిల్లా ఘణపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఘన లింగేశ్వర భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగిందని కమ్మరి గోపి తెలిపాడు.మండలంతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కేసీగుప్త జయంతి వేడుకలు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** కల్వకుంట్ల చంద్రసేన గుప్త(వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు) జయంతి వారోత్సవాల్లో భాగంగా వాసవీక్లబ్ కేసీజీఎఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో కేసీగుప్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ భవన్‌లో కేసీ గుప్త చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేసీ గుప్త వాసవీక్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు ఇరివెంటి రమేష్,శివ జగదీశ్వర్, దుగ్గి అశోక్, చిగుళ్లపల్లి శ్రీధర్, కొండూరి కృష్ణయ్య, పీఎస్ఎన్ గుప్త తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వెల్దండ మండల వాసి మృతి

**వెల్దండ, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని చల్లపల్లి గ్రామానికి చెందిన అశోక్ (32) సోమవారం తెల్లవారుజామున మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... చల్లపల్లి గ్రామానికి చెందిన పోలే అశోక్ జీవన రీత్య హైదరాబాద్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. అశోక్ అత్తగారు గ్రామమైన ఇర్విన్‌లో తన భార్య ఉండటంతో తన భార్య వద్దకు ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుంచి ఇర్విన్‌కు వస్తుండగా మార్గమధ్యలో చెట్టుకు ఢీకొనడంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య సాలమ్మ ఉంది.

## చత్తీష్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**ఇటిక్యాల సెప్టెంబర్2 ప్రభాతవార్త:** చత్తీష్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్‌గా లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించడంతో సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా,సోమవారం ఢిల్లీలో సీనియర్ కాంగ్రెస్‌నాయకులు, రాజస్థాన్ మాజీ డిప్యూటి సీఎం, ఏఐసిసి జనరల్ సెక్రటరి, చత్తీష్ ఘడ్ రాష్ట్ర ఇంచార్జ్ సచిన్ ఫైలట్‌నుకలిసిశాలువాతోఅలంపూర్‌మాజీఎమ్మెల్యేసంపత్‌కుమార్ సత్కరించారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అయిజ సెప్టెంబర్2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎక్లాస్ పురం గ్రామంలో సోమవారం గ్రామంలో ప్రబోధా సమితి -హిందూ జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యం లోపిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఏ క్లాస్‌పురంపుష్ప నరసింహారెడ్డి పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా అలంపూర్‌నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి పల్లకిని పేవలో పాల్గొన్నారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ వేడుకకు నన్ను ముఖ్య అతిథిగా పిలిచినందుకు స్వామి వారిని దర్శించుకున్నందుకు అదృష్టంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వావిలాల రంగారెడ్డి గ్రామపెద్దలు, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహితనికే క్షణం...క్షణం...

**వైద్య సేవలో రాణించి రాజకీయ రంగంలో సేవకుడిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** రాజకీయ రంగంలో ఆరగ్రేటం చేసిన తొలి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వైద్య సేవలను మానుకొని నిరంతరం ప్రజాసేవలోనే గడపడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను, చెరువులు,కుంటలు, వాగులుతెగిపోవడంతో పంట నష్ట పరిహారం చోటు చేసుకోవడంతో సోమవారం ఉదయం నుంచి నియోజకవర్గం లోని మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. అదే విధంగా నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి, షాది ముబారక్‌లకు ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు చెక్కులకు త్వరగా అందించాలని సదుద్దేశ్యంతో వాహనంలోనే కూర్చొని చెక్కుల పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే పనిలో నిమగ్నమయ్యారు. రాజకీయ రంగంలో సేవకుడిగా పనిచేస్తున్నారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాలువలో పడి మహిళ మృతి

**మక్తల్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** పట్టణంలోని యాదవ్‌నగర్‌కు చెందిన యాదమ్మ (52) ప్రమాదవశాత్తు భీమా కాలువలో జారిపడి మృతి చెందినట్లు మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. కాలువ సమీపంలోని తమ పొలానికి వెళ్లి వస్తా అని శనివారం ఇంట్లో నుంచి బయటకు వచ్చిన యాదమ్మ ఎంత సేపటికి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో వెతికినా దొరకలేదు. సోమవారం ఉదయం కాలువలో మహిళ మృతదేహం ఉన్నట్లు అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.కాలువలో పడి ఉన్న మృతదేహంయాదమ్మదిగా గుర్తించి, బయటకు వెలికితీసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ఆశా వర్కర్ లక్ష్మి కుటుంబానికి న్యాయం చేయాలి

**మక్తల్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** మండలంలోని జక్లేర్‌లో ఆశా వర్కర్‌గా విధులు నిర్వహిస్తూ పని భారంతో మృతి చెందిన లక్ష్మీ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జక్లేర్‌లో 167వ జాతీయ రహదారిపై ఆశా వర్కర్లు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవిందరాజు మాట్లాడుతూ ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వాలు వారికి కనీస వేతనాన్ని సైతం ఇవ్వడం లేదన్నారు. వేళాపాళా లేకుండా పని చేస్తూ ఆశా వర్కర్లు ఒత్తిడికి గురవుతున్నారన్నారు.మృతి చెందినలక్ష్మి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఆమె కుటుంబంలో ఒకరిని ఆశా వర్కర్‌గా ఎంపిక చేయాలని అంత్యక్రియలకు రూ.50 వేలు అందజేయాలని గోవిందరాజ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటి యు కర్ని పిహెచ్‌సి కమిటి అధ్యక్షురాలు గోవిందమ్మ, ఇందిరమ్మ, యశోద, అమీనా బేగం,అనిత,నాగమ్మ,సుజాత,లక్ష్మి,అనురాధ,వెంకటమ్మ, సుజాత పాల్గొన్నారు.

## గడ్డం సాయిబన్నకు ఘన నివాళులు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** పట్టణ దివంగత చైర్మన గడ్డం సాయిబన్న వర్ధంతిని అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిర్చి వెంకటయ్య, రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ చనిపోయి చాలా సంవత్సరాలు గడిచినప్పటికి ఇప్పటికి ప్రజల మనసుల్లో మెదులుతూనే ఉన్నదన్నారు. అన్నా అంటే చాలు నేనున్నా అంటూ వారి సమస్యను సావధానంగా విని పరిష్కారం వరకు నిరంతరం ప్రయత్నించిన నాయకుడు స్వర్గీయ గడ్డం సాయిబన్న అన్నారు. కార్యక్రమంలో అభిమాన నాయకుడు తదితరులు ఉన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌లో ఇల్లు దగ్ధం

**మూసాపేట, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :** కర్రె అమిర్యానాయక్ కుటుంబ సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం కోసం గత రెండు రోజుల క్రితం అందరు కొత్త బట్టలు తెచ్చుకుని సోమవారం పుణ్యక్షేత్రం అయిన మన్యంకొండ వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనంలో ఉన్నంగానే ఇల్లు కాలిపోయింది. ఈ వార్త వినగానే సొమ్మసిల్లి పడిపోయారు.ఈ షార్ట్ సర్క్యూట్‌లో ఇంట్లో ఉన్న నూతన వస్త్రాలు, వంట సామాగ్రి, ఇల్లు కట్టుకుందామని బ్యాంక్ నుండి క్రాప్‌లోన్ డబ్బులు మరికొంత అప్పు తెచ్చుకుని ఇంట్లో బీరువాలో రూ.6 లక్షలు పెట్టారు. అవి కూడా కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ బ్రహ్మంగౌడ్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చెప్పారు.బాధితులకు గ్రామపంచాయతీ ఆఫీస్‌లో పునరావాసం కల్పించి వారికి భోజన వసతులు చూసుకుంటారని బాధితులకు హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ లలిత నరేష్ నాయక్, బాధితఉలకు రూ. 5వేలు, మాజీ ఎంపిటిసి కన్యానాయక్, 50 కేజీల బియ్యం, కూరగాయలు ఆర్థిక సాయం చేశారు. మూడవ రాజేష్ నాయక్ రూ. 5 వేలను అందజేశారు. రామచంద్రనాయక్, తండా వాసులు మొత్తం కలిపి సంబంధిత రెవెన్యూ సిబ్బంది తహసిల్దార్ తక్షణ ఆర్థిక సహాయం ఏర్పాటు చేయాలని నూతన ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని దాదాపు 9 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్న కోరారు. కార్యక్రమంలో తండావాసులు గోపాల్ నాయక్, కృష్ణనాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :** తెలుగు ప్రజల ఆరాధ్యుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం ఏర్పాటు చేసుకున్నారని రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు లాంటి ఎన్నో చారిత్రాత్మకమైన పథకాలను తెచ్చి, పేదల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలను ఆయన కొనియాడారు.ఉన్నత వర్గాల వారికే పరిమితమైన ఇంజనీరింగ్, మెడికల్ లాంటి కోర్సులను నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు చెల్లించి ఎందరో ఇంజనీర్లను, డాక్టర్లను తయారు చేసినఘనత వైఎస్‌కే చెల్లిందన్నారు.వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఆశయాలనుకొనసాగింపుగా ముఖ్యమంత్రి రేవంత్‌ండ్డి సారథ్యంలో రైతులసంక్షేమానికి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, రైతు రుణమాఫీ పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంట్‌పథకం, పేదప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను కొనసాగిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్, ఎన్టీఆర్ విగ్రహాలు చేస్తామని ఆయన స్పష్టంచేశారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, బెక్కరి అనిత, మధుసూదన్‌రెడ్డి,డిసిసి ప్రధానకార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, నవనీత, సిజె బెనహర్, అజ్మత్‌అలీ, రాములుయాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** చిరస్మరణీయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి కొనియాడారు. 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలకేంద్రంలో వైఎస్ వర్ధంతి సందర్భంగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కల్వకుర్తిఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి వేలరూపాయల కోట్లు బడ్జెట్‌లో కేటాయించి పనులు ప్రారంభించి ప్రధాన కాల్వద్వారానీళ్లు అందించిన ఘనతరాజశేఖర్‌రెడ్డికే దక్కిందన్నారు.తెలంగాణ ప్రభుత్వ హయంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. 69వేల కోట్లు అప్పు ఉన్న రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత లక్షల కోట్లను అప్పులు చేసిందన్నారు. రాజీవ్‌గాంధీ, ఆరోగ్యశ్రీ సేవలనుపేదలకు అందించిఆయుష్య పోసినదేవుడని పేర్కొన్నారు. అత్యావసర సమయాల్లో 108తో ఆదుకున్నారని, 104తో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిట్లో వైద్య సేవలను చేరువులోకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తిలో :** పేదల పెన్నిధి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. 15వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సమీపంలోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులుచిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి,నాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చిన్న రాంరెడ్డి, బొమ్మ ఆంజనేయులు, భాస్కర్‌రెడ్డి, గణేష్, రేష్మ, రమాకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, కాంగ్రెస్ అనుబంధా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**భూత్పూర్,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి దివంగత వై రాజశేఖర్‌రెడ్డి(వైఎస్సార్) 15వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుగోవర్ధన్‌గౌడ్, హరియానాయక్, బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,సంజీవరెడ్డి, బజారు పరుశురాం, మొయినొద్దిన్, మునిస్వామి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

**మక్తల్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** పేదల జీవితాలపై దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని సంతకం చేసి, పేదల పాలిట దేవుడిగా నిలిచి పోయారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం మక్తల్ పట్టణంలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో గణేష్,రవికుమార్, కట్ట సురేష్, కున్సి నాగేందర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

**వెల్దండ, సెప్టెంబర్02 ప్రభాతవార్త:** ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైతులు, ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో నాయకులు టి.శేఖర్, కడారి శ్రీనివాస యాదవ్, హమీద్, కృష్ణ ముదిరాజ్, కాదూరాం, రమేష్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

**గోపాల్‌పేట సెప్టెంబర్2 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర మాజీ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా టౌన్ అధ్యక్షుడు శివన్న ఆధ్వర్యంలో గోపాల్ పేట్‌మండల కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న,ఉపాధ్యక్షుడు నాగాశేషుయాదవ్, మేస్త్రి బాలయ్య,కేతేపల్లి వెంకటయ్య, మాజీ వైస్ఎంపీపీ చంద్రశేఖర్, బ్యాచారి శాంతయ్య,ఉప్పరి యాదగిరి, ప్రవీణ్ కుమార్, రవి నాయక్, కొంకలి వెంకటేష్, శ్రీశైలం, పర్వతాలు, కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు ఆగష్టు 2 ప్రభాతవార్త:** పెబ్బేరు లో దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నేతలు మాట్లాడుతూ 108 అంబులెన్సు ప్రవేశ పెట్టిన ఘనత తనదని విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంట్ ప్రవేశ పెట్టి బడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించారని ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేదలకు వైద్యం అందించారని ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, రవీందర్ నాయుడు, గంధం రంజిత్ సర్వేష్, దయాకర్‌రెడ్డి, బానుప్రకష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.



వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి









## అవినీతి, భూకబ్జాలు నిరూపించు..

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించింది,పార్కులను ఏర్పాటు చేసింది తానేనని, పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంటే లారీ అసోసియేషన్ వాళ్లకు నాలుగు ఎకరాల ఆసైన్డ్ ల్యాండ్‌కు డబ్బులు చెల్లించానని అప్పజెప్పనని ట్యాంక్ బండ్ల అభివృద్ధి, అవి కాకుండా గత తొమ్మిది నెలల్లో అనిరుధ్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక ఏ కార్యక్రమం చేపట్టాడో చూపించాలన్నారు. వంద పడకల దవాఖాన విషయంలో రాజకీయం చేయడం ఏంటని ప్రశ్నించారు. దవాఖాన కట్టాలనుకున్నప్పుడు పట్టణంలో ఎక్కడ ప్రభుత్వ భూమి లేదని, అప్పుడు ఈ హైవే రోడ్డు ఇంత ఎత్తుకు నిర్మించలేదని, హైవే రోడ్డు ఎత్తు కావడంతో నీరు ఎక్కువగా దవాఖానాలోకి చేరింది అన్నారు. భారీ వర్షం కురిసినప్పుడు ఇది సహజమేనని, ఇప్పుడైనా ఎక్కడైనా పట్టణంలో ప్రభుత్వ జాగా మూడు ఎకరాల్లో చూపిస్తే అనిరుధ్‌రెడ్డి కొని ఇస్తే తాము భవనం కట్టడానికి సిద్ధంగా ఉన్నానని తన సొంత ఖర్చుల తో దవాఖాన నిర్మిస్తామని సవాల్ విసిరారు. సిఎన్ఆర్ ఫౌండేషన్ పేరుతో ఒక్క రూపాయి ఎక్కడైనా వసూలు చేసినట్లు నిరూపించిన, బాలానగర్, గంగాపూర్ రోడ్డు తాను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చూపించిన తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని, కాంగ్రెస్ పార్టీలోకి చేరుతానని తెలిపారు. ఉదండాపూర్ రైతులను గతంలో రెచ్చగొట్టి పొలాలు దున్నుకోవాలని ప్రాజెక్టు కోసం ఇవ్వవద్దని చెప్పి, ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ఎక్కువ పెంచి ఇస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందని స్పష్టం చేశారు. పెద్దగుట్ట మీద రాజకీయాలు చేసింది మీ కాంగ్రెస్ నాయకులు కాదా అని ప్రశ్నించారు. బాలానగర్ వద్ద చనిపోయిన రోడ్డు బాధితులకు నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కబ్జాలు, భూకబ్జాలు జరిగేవని, తన హయాంలో 10 శాతం జిపి ల్యాండ్లను గుర్తించి పార్కులు ఏర్పాటు చేశామని తెలిపారు. కాటన్ మార్కెట్ ఏర్పాట్లు చేయడానికి 20 ఎకరాల పొలం ఇప్పించడానికి తాను రైతులతో మాట్లాడానని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య,డిసిఎంఎస్ చైర్మన్‌పట్లప్రభాకర్‌రెడ్డి,కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి,నందకిశోర్‌గౌడ్,దేవా, పుష్పలత,లత, నాయకులు నాగిరెడ్డి, జీనురాల సత్యం, ఇంతియాజ్ ఖాన్, పిట్టల మురళి పాల్గొన్నారు.

## పూర్తిగా మునిగిన బీచుపల్లి కృష్ణనది పుష్కర ఘాట్లు

**ఇటిక్యాల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కర్ణాటక ప్రాంతం ఎగువన కురిసిన భారీ వర్షాల కారణంగా ఆ ప్రాంత జలాశయాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో దిగువన ఉన్న జూరాల ప్రాజెక్టు లోకి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు వైపు జూరాల ప్రాజెక్టు నుండి 45 గేట్లు ఎత్తి 4 లక్షల 18 వేల 392 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేయడంతో బీచుపల్లి వద్ద కృష్ణానది ఉగ్రరూపం దాల్చి పూర్తిగా పుష్కర ఘాట్లు వరద నీటితో మునిగిపోయాయి. అదేవిధంగా శివాలయం చుట్టూ కృష్ణా నది వరద నీరు చేరడంతో సోమవారం శ్రావణమాసం చివరి రోజు కావడం అలాగే అమావాస్య కావడంతో పూజలు చేసేందుకు భక్తులు మహిళా భక్తులు ఇబ్బందులు పడ్డారు. అమావాస్య సవదర్భంగా బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని ఆలయాలకు జిల్లా నుండి కాక పెబ్బేరు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో పుణ్యక్షేత్రంలోని ఆంజనేయస్వామి , శివాలయం, కోదండ రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు రోజులుగా బీచుపల్లి కృష్ణ నదికి వరద నీరు పోటెత్తడంతో ఆదివారం జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పరిశీలించారు.అలాగే డిఎస్పి సత్యనారాయణ కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా నది ఉధృతి కారనంగా పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు పర్యాటకులను లోపలికి వెళ్ళనీయకుండా బారికెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో నదిలోకి భక్తులు పర్యాటకులువెళ్లకుండా పోలీస్‌శాఖఆధ్వర్యంలోభారికెడ్లు ఏర్పాటు చేశారు. అంతేకాక గజఈతగాళ్లను కూడాఅందుబాటులో ఉంచారు. బీచుపల్లి కృష్ణానది వరద ఉధృతి ఉండటంతో ఎటువంటి ఎటు వంటి ఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. గజ ఈతగాళ్లు సైతం పెద్ద సంఖ్యలో పుష్కర ఘాట్ల దగ్గర అధికారులు వారిని అందుబాటులో ఉంచారు.





శివాలయం చుట్టూ చేరిన వరద నీరు ఇబ్బందులు పడిన భక్తులు

## రాజకీయాలకతీతంగా మహబూబ్‌నగర్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారిస్తానని ఎంపి హామీ ఇచ్చారని, మహిళలు కూడా పెద్దఎత్తున వచ్చి రైల్వేబ్రిడ్జి సమస్య గురించి ఎంపికి కూడా తెలిపారని మహబూబ్‌నగర్ పట్టణం అభివృద్ధియే ప్రధానంగా అందరం కలిసి పని చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కౌన్సిలర్లు జాజిమొగ్గ నర్సింహులు, లక్ష్మణ్ యాదవ్, ఆంజనేయులు, రామాంజనేయులు, నాయకులు సిరాజ్ ఖాద్రి, శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## సమన్వయంతో సహాయ సహకారాలు

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యాధికారులు విష జ్వరాల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను వెంటనే గుర్తించి వారికి పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడికి తరలించాలని, అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. వెంటనే పంట నష్ట పరిహారం వివరాలను నివేధిక ద్వారా అందించాలని వ్యవసాయాధికారులను కోరారు. ప్రభుత్వం ప్రజలను ఆదుకునేందుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఆదవలో ఉన్న వారిని ఆదుకోవడం బాధ్యతగా గుర్తించాలన్నారు.కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

## చిన్నోనిపల్లి బాధితుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా

■ గద్వాల మాజీ జడ్పి చైర్మన్ సరిత



**గద్వాల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** చిన్నోనిపల్లి గ్రామంలోకి రిజర్వాయర్ నుండి గ్రామంలో వరదనీరు చేరుకుంటుందని దీంతో గ్రామస్థులు బిక్కు, బిక్కుమని నివాసాలు ఉంటున్నట్లు ఆందోళన చెందుతున్న విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత సోమవారం గ్రామస్థులతో కలిసి సందర్శించారు. దీంతో గ్రామస్థులు తమ సమస్యలను సరితకు తెలుపుతూ షీఫ్టింగ్ చార్జీలు ఇవ్వలేదని, ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో విద్యుత్ ,తాగునీటి, మౌలిక సదుపాయాలు కల్పించకుండా గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు తమపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. చిన్నోనిపల్లి గ్రామస్థులు కన్నీరు కారుస్తూ ఆవేదన వెలిబుచ్చారు. అనంతరం అక్కడికక్కడే బాధితుల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్, ఇరిగేష్ అధకారి ఈఈ రహీంవుద్దీన్ లతో చరవాణి ద్వారా సరిత మాట్లాడుతూ చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను త్వరితగితన పూర్తి చేసి ప్రజలకు నష్టం జరుగక ముందే, ఆర్ అండ్ ఆర్ సెంటర్ ను వినియోగంలోకి తీసుకువచ్చి, వారికి పెండింగ్ లో ఉన్న బిల్లు లను అందించాలని కోరారు. గతంలో 18 సంవత్సరాల లోపు ఉన్న వారికి ప్లాట్లు ఇవ్వలేదని, ఇప్పుడు అలాంటి వారిని గుర్తించి నివాస గృహాల నిర్మాణం కోసం ప్లాట్లు మంజూరుచేయాలని అధికారులకు సరిత సూచించారు. చిన్నోనిపల్లి గ్రామస్థులు ఎవరు కూడా అధైర్య పడవద్దని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒకరికి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట చిన్నోపల్లి రాజర్వాయర్ నిర్వాసితులు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామాల నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ను పునరుద్ధరించండి: జిల్లా కలెక్టర్

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :** భారీవర్షం కారణంగా నీట మునిగిపోయిన సబ్ స్టేషన్‌ను తక్షణమే పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిధి లోని పెద్ద వడ్డెమాన్ సమీపంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆమె తనిఖీ చేశారు. కాగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వడ్డెమాన్ సమీపంలో గల మన్నె వాగు వరదనీరు పోటెత్తడంతో విద్యుత్ సబ్ స్టేషన్ లోపలికి వరదనీరు ముంచెత్తడంతో అధి కారులు విద్యుత్‌సరఫరాను నిలిపివేశారు. అంతేకాక సబ్ స్టేషన్‌లోని బ్యాటరీలు సైతం పనిచేయకుండా ఆగిపోయాయి.సబ్ స్టేషన్‌లో చేరిన నీటిని వెంటనే పంపుల ద్వారా బయటికి పంపించాలని, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అంతేకాక బ్యాటరీలు సైతంకొత్తవి ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.అంతేకాక బ్యాటరీలు సైతంకొత్తవి ఏర్పాటు చేయాలనివిద్యుత్ శాఖఅధికారులను ఆదేశించారు.విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ సురేష్ తదితరులు ఉన్నారు.



సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

## మట్టి గణేష్ విగ్రహాలతో ప్రకృతిని కాపాడండి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

**గద్వాల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** మట్టి గణేష్ విగ్రహాలను ఉపయోగించి, ప్రకృతిని కాపాడటంలో ప్రజలందరూ తమ వంతు భాధ్యతగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్లర్ ఆఫ్ ప్యారిస్ (పీడీఓ) గణేష్ విగ్రహాలలో అధికంగా రసాయనాలు ఉండడం వల్ల, ఇవి పర్యావరణాన్ని తీవ్రమైన నష్టం కలిగిస్తాయని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులుగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని అన్నారు. విదేశాల నుంచి దిగుమతి అయ్యే పీఓసీ గణేష్ విగ్రహాలకంటే మన రాష్ట్రములో తయారు చేయబడే మట్టి గణపతులు పర్యావరణానికి మంచిదని, వాటివల్ల చెరువులు, సరస్సులు కాలుష్యం కాకుండాఉంటాయని తెలిపారు.వినాయక చవితిని పర్యావరణ హిత పండుగగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ ఏడాది తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి 8 అంగుళాల మట్టి గణపతి విగ్రహాలను అందించి, పర్యావరణంపై పెద్ద ఎత్తున అవగాహనకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలలో భాగంగా, రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శనలు ఆటోట్రాలీల ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు, కళాజాత పోషకుల నిర్వహణ, పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్ పోటీలు నిర్వహించడంతో పాటు, చేతివృతుల వారికి మట్టి విగ్రహాలు తయారీపై శిక్షణ ఇవ్వడం జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాసులు, ఆర్.డి.ఓ రామ్ చందర్, ఏ.ఓ వీర భద్రప్ప , సి సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, కాలుష్య నియంత్రణ మండలి మీడియా కో ఆర్డినేటర్ సోమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరణ చేస్తున్న కలెక్టర్, అధికారులు

## మున్సిపల్ వేలం రూ. 70.50 లక్షలు

■ జడ్చర్ల మున్సిపాలిటీలో చికెన్, మటన్, చేపల వ్యర్థాలు తరలించేందుకు టెండర్

■ వేలంలో దక్కించుకున్న గద్వాల వాసి నరసింహులు

**జడ్చర్ల, సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీకి భారీగా ఆదాయం వచ్చి చేరింది. సోమవారం చికెన్, చేపలు, మటన్ వ్యర్థాలను వేలం వేయగా వేలంలో 10 మంది పాల్గొన్నారు. అందులో గద్వాల జిల్లా ఎర్రవల్లి గ్రామానికి చెందిన నర్సింలు తండ్రి గడ్డన్న రూ. 70.50, 000 ఒక సంవత్సరం కొరకు చికెన్, చాపలు, మటన్ వ్యర్థాలను తరలించేందుకు వేలంలో తీసుకున్నారు. కమిషనర్ రాజయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సారిక రామ్మోహన్, కౌన్సిలర్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఇదిలా ఉండగా వేలం జరగకుండా కేవలం రూ. 70 వేలకే మున్సిపాలిటీకి చెందిన ఓ వ్యక్తికి అప్పజెబుతున్నారని నెలరోజుల కిందటే ప్రచారం జరిగింది. జిల్లాలోని మిగతా మున్సిపాలిటీలో లక్షల్లో వేలం పోతుండగా జడ్చర్లలో అంత తక్కువ వేలం లేకుండా ఒక వ్యక్తికి అప్పజెప్పడం ఏంటని స్థానిక ప్రజా ప్రతినిధి అందుకు రిఫర్ చేయడం ఏంటని ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. అయితే ఈ విషయం ఈ నోటా ఆ నోటో బయటికి రావడంతో మున్సిపల్ యంత్రాంగం ఒక్కసారిగా టెండర్‌కు నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఆరోపణలకుచెక్ పడింది. ఈ క్రమంలో సోమవారం జరిగిన వేలం పాటలో అత్యధికంగా రూ.70 లక్షల 50 వేలకు టెండర్ తగ్గించుకోవడంతో మున్సి పాలిటీకి భారీ ఆదాయం సమకూరినట్లు అయింది.



వేలంపాట నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజయ్య

## నది పరివాహక ప్రాంతంలో ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు అనేపథ్యంలో కృష్ణానది ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు గాని రైతులు పశువుల మేపేందుకు గాని నది పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు గ్రామాలలో దండోరా వహిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సంవత్సరం కురుస్తున్న వర్షాలకు ఎమ్మెల్యే సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పంటల సమృద్ధిగా పండించుకునేందుకు రైతులు వ్యవసాయ పదాలు నిమగ్నమై పనులు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. జూరాల గ్రామం నుండి కృష్ణ నది దగ్గరకు వెళ్లివరద ప్రవాహాన్నిపర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలోఆత్మకూరు మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ అధ్యక్షులు రహమతుల్లా కాంగ్రెస్‌నాయకులు మనివర్ధన్‌రెడ్డి, జూరాల మహమూద్‌మధు,మచ్చేందర్‌గౌడ్,నల్లగొండ శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువు నాయకులు కాంగ్రెస్‌కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులతో పులకించిన శ్రీవీరభద్ర స్వామి దేవాలయం



మహా హోమయజ్ఞంలో పాల్గొన్న భక్తులు

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆచార్యపూర్ గ్రామ సమీపంలో అతిపెద్ద ఎత్తైన కొండపై స్వయంభూ వెలసిన శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తజనంతో శ్రీ వీరభద్రస్వామి దేవాలయం పులకించిపోయింది. శ్రావణ ఆఖరి సోమవారము సందర్భంగా దీపం శాంతి, కళశ ప్రదక్షిణలు, హోమం తదితర కార్యక్రమాలని దేవాలయ నిర్వాహకులు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా తండోపతండాలుగా తరలివచ్చి శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. హోమయజ్ఞంలో భక్తులు పాల్గొన్నారు. వచ్చి వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. దీపంశాంతి, మహాయజ్ఞం కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు రాము నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన పీఏసీఎస్ డైరెక్టర్

**వెల్దండ, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన దండు యాదమ్మ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ చికిత్స పొందుతున్న యాదమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో నాయకులు పుల్లయ్య, పార్టీ నాయకులు కృపానందం తదితరులు ఉన్నారు.



బాధితురాలిని పరామర్శిస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్

## అనుమతి లేని ఆసుపత్రికి నోటీసులు



అనుమతి లేని ఆసుపత్రికి నోటీసులు ఇచ్చిన జిల్లా వైద్య శాఖాధికారులు

**గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం (పాత బస్టాండ్) లోని చెవి, ముక్కు, గొంతు క్లినిక్ ను సోమవారం ప్రభుత్వ వైద్య సిబ్బంది తనఖీలు నిర్వహించారు. ఆసుపత్రికి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010రూల్స్ 2011 ప్రకారము అనుమతులు లేనందువల్ల (రిజిస్ట్రేషన్ చేసుకోకుండా క్లినిక్ నిర్వహిస్తున్నందు వల్ల) ఈ క్లినిక్ నిర్వహించు యాజమాన్యం వారికి, క్వాలిఫైడ్ డాక్టర్‌కు నోటీసు అందజేశారు. ఈ సంద ర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారి డాక్టర్ కె.నవీన్ కుమార్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ కె మధుసూదన్‌రెడ్డి ఇంచార్జి డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్.సుమిత్ చంద్రరెడ్డి, (ఎపిడయాలజిస్ట్) నరసయ్య (హెల్త్ అసిస్టెంట్) వైద్య ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మృతదేహంతో రాస్తారోకో

### - పోలీసుల లాఠీ-చార్జ్‌తో సద్దుమణిగిన రాస్తారోకో

**కల్వకుర్తి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో సోమవారం సాయంత్రం వెల్దండ మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన అశోక్ మాడ్గుల మండలం ఇర్విన్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం అశోక్ మృతదేహన్ని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు మృతుడి మృతి చెందిన సంఘటనలో అనుమానం ఉందని మృతుడు అశోక్ కుటుంబ సభ్యులు, బంధువులు స్థానికపాలమూరు చౌరస్తాలో సాయంత్రం రాస్తారోకో చేశారు. దీంతో వాహనాలు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులతో సముదాయించిచెప్పిన రాస్తారోకో విరమించడంతో మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకోవడంతో పోలీసులు లాఠీ చార్జ్ చేయడంతో రాస్తారోకోను కుటుంబ సభ్యులు, బంధువులు విరమించారు. సంఘటన స్థలంలో తహసీల్దార్ ఇబ్రహీం, సీఐ నాగర్జున, ఎస్ఐ మాధవరెడ్డి, కురుమూర్తి, వీరబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



పాలమూరు చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న పోలీసులు



మృతదేహన్ని తరలిస్తున్న పోలీసులు

## డేంజర్ బెల్స్‌లో వట్టెం నిర్వాసితులు

- ◆ ఇండ్లపై విరిగిపడ్డ మట్టిపెళ్లలు, బండరాళ్లు
- ◆ రక్షణ కల్పించాలంటున్న నిర్వాసితులు
- ◆ తృటిలో ప్రాణాలతో బయటపడ్డ కుటుంబం

**బిజినేపల్లి, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :** కుండపోత వర్షాల ధాటికి వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ నిర్వాసితుల ఇండ్లపై మంగళవారం తెల్లవారు జామున ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. ఆర్అండ్ఆర్ కాలనీ పక్కనే తవ్వేసిన గుట్ట కొండ చరియలు కుంభవృష్టి కురవడంతో నిర్వాసితుల ఇండ్లపై విరిగిపడి ఆప్రాంతం డేంజర్ జోన్‌గా మారింది. మట్టిదిబ్బలు ఇంట్లోకి దూసుకొచ్చి తృటిలో ప్రాణాపాయం తప్పిందని నిరాశ్రయులైన బాధితులు వాపోయారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల మేరకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములతో పాటు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాసం కోసం అప్పటి ప్రభుత్వం పక్కనే ఉన్నగుట్టను తోడేశారు. ఆనేకాన్ పల్లి, ఆనేకాన్‌పల్లి తండా, కారుకొండతండా, జీగుట్ట తాండాకు చెందిన 466 మంది నిర్వాసితులకు 250 చదరపు గజాల చొప్పున ప్రభుత్వం ప్లాట్లు కేటాయించారు. జీగుట్ట తండా, కారుకొండ తండాల నిర్వాసితులు భారీ వర్షాలు వస్తే కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అప్పట్లోనే భయాందోళన వ్యక్తం చేసి తాము కేటాయించిన ప్లాట్లను వదిలేసి బిజినేపల్లి గ్రామ సమీపంలో పరిహారం నగదుతో ప్లాట్లు కొనుగోలు చేసుకుని ఇండ్లు నిర్మించుకున్నారు. అనేకాన్ పల్లి తండా, అనేకాన్‌పల్లి గ్రామానికి చెందిన నిర్వాసితులు మాత్రం పరిస్థితి లేక ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లోనేఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వానలకు సోమవారం తెల్లవవారుజామున కొండ చరియలు విరిగి పక్కనే ఉన్న గవిళ్ల వెంకటయ్య ఇంట్లోకి దూసుకెళ్లాయి. చిన్న పిల్లలతో నిద్రిస్తున్న బాధితులు పెద్ద శబ్దానికి లేచి చూడగా ఇంట్లోకి మట్టి దిబ్బలు పడడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీసినట్లు వాపోయారు. పక్కనే ఉన్న మరో బాధితుడి ఇంటిపై మట్టి గడ్డలు పడి బురదమయంగా మారింది. గుట్టకు మరోవైపు ఉన్న మాజీ సర్పంచ్ మూడవత్ రమణి రాము నాయక్ ఇంటిపక్కనే కొండ చరియలు విరిగి రోడ్డుపై అడ్డంగా పడ్డాయి. అప్పట్లో ప్రభుత్వం వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్ పనుల కోసం తోడేసిన గుట్ట ప్రాంతంలో ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా నిర్వాసితులమైన తమకు ప్లాట్లు కేటాయించి అన్యాయం చేశారని ఆవవేదన వెలిబుచ్చారు. రిజర్వాయర్ నిర్మాణంతో ఇండ్లు భూములు కోల్పోయిన తమకు తిరిగి అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవనంసాగించే విధంగా తమను మట్టి దిబ్బలపాలు చేశారని శాపనార్థాలు పెట్టారు. ఇప్పటి ప్రభుత్వం వెంటనే నిర్వాసిత కాలనీకి రక్షణ కల్పించి సగం తవ్వేసిన కొండను పూర్తిగా తవ్వి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. దళిత గిరిజనులమైన తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. నిర్వాసిత ఇండ్లపై మట్టి పెల్లలు రాళ్లు పడ్డ సంఘటనను తహసిల్దార్ శ్రీరాములు పరిశీలించారు.



కొండచరియలు విరిగిపడి ఇంట్లోకి వచ్చిన మట్టిదిబ్బలు



మట్టి దిబ్బలు ఇంట్లోకి దూసుకొచ్చి తృటిలో ప్రాణాపాయం తప్పించుకున్న కుటుంబ సభ్యులు

భయాందోళన వ్యక్తం చేస్తున్న నిర్వాసితులు

## రసూల్ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తాం

- ◆ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- ◆ రసూల్ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్, అచ్చంపేట ఎమ్మెల్యే

**అచ్చంపేట, సెప్టెంబర్02 ప్రభాతవార్త:** అత్యంత పురాతనమైన చరిత్ర కలిగిన రసూల్ చెరువు మరమ్మత్తులకు కావాల్సిన వ్యయ ప్రణాళికలను వెంటనే రూపొందించి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు ఇరిగేషన్, అటవీ శాఖల అధికారులను ఆదేశించారు. బల్మూర్ మండలం బిల్లకల్ గ్రామ పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న రసూల్ చెరువును సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడిలతో కలిసి పరిశీలించారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల రసూల్ చెరువు నిండుగా అధికమైన నీరు అలుగు ద్వారా పారుతోంది. చెరువు పరిసరాలను కలెక్టర్, ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించారు. మరమ్మత్తులు చెరువు చుట్టు ట్రెక్కింగ్ ఏర్పాట్లకు కావాల్సిన వ్యయ ప్రణాళికను రూపొం దించాలని ఇరిగేషన్ ఏఈ రమేష్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువు మరమ్మత్తుకు కావాల్సిన ప్రణాళికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల రసూల్ చెరువును పరిరక్షిస్తూ పర్యాటక రంగంగా అభివృద్ధి పరిచేలా ప్రణాళికలు రూపొందించి సంసిద్ధం చేయాలని అందుకు అటవీ శాఖ మంత్రిని చెరువు వద్దకు పిలిచి అనుమతి పొందేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో అటవీశాఖ అధికారులు పనులు చేపట్టేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రసూల్ చెరువు అలుగు నుంచి నీటి ప్రవాహం సాఫీగా ప్రవహించేలా చెత్త చెదారాన్ని తొలగించేలా వెంటనే మనుషులతో తొలగించాలని అధికారులకు సూచించారు. దట్టమైన నల్లమల్ల ప్రాంతంలో పర్యాటక రంగంగా అభివృద్ధి పరిచి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎఫ్‌డీఓ తిరుమలరావు, డీఎస్పీ శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ రమేష్, బల్మూర్ తహసీల్దార్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



రసూల్ చెరువును పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

## బాధిత గొర్రె కాపరులకు తక్షణ సహాయం అందించాలి

**- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** తాడూర్ మండల పరిధిలోని సిర్సవాడ గ్రామంలో అకాల వర్షానికి 250 గొర్రెలతో పాటు ఇరువురు వరదల్లో చిక్కుకొని అవస్థలు ఎదుర్కొన్న సంఘటనలో అధికారులు స్పందించి ఇరువురి ప్రాణాలను కాపాడటం జరిగిందని, జీవాల నష్టాన్ని గుర్తించి వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌లను కోరారు. సోమవారం వరద ప్రాంతాల సందర్శనలో భాగంగా తాడూర్ మండల పరిధిలో పర్యటించిన ఆయన సిర్సవాడకు చేరుకొని బాధితులతో సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు వరదల సమయంలో అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. వెంటనే వారిని ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభి వాగును పరిశీలించి మాధారం, సిర్సవాడ గ్రామాల మధ్యన బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.



గొర్రె కాపరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

## ఎమ్మెల్యే ఆదేశానుసారం కేఎల్ఐ డీ-82 కాల్వ పరిశీలన



కల్వర్టు వద్ద అడ్డుగా ఉన్న రాళ్లను పరిశీలిస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్02 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలో కొనసాగుతున్న కేఎల్ఐ డీ-82 కాల్వ పనుల్లో భాగంగా కల్వర్టుల వద్ద అడ్డుగా రాళ్లు ఉండటాన్ని గమనించిన రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఈఈ శ్రీకాంత్‌కు ఫోన్ ద్వారా సమాచారమిచ్చి రాళ్లను తొలగించాలని ఆదేశించడంతో డీఈ సమ్మయ్య కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ కల్వర్టు వద్ద అడ్డుగా ఉన్న రాళ్లను తొలగించి సాఫీగా నీరు పోయే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలానికి కేఎల్ఐ నీరు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అధ్వానంగా గుర్లపల్లి రోడ్డు



గుంతలమయమైన రోడ్డు

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** మండలంలోని గుర్లపల్లి గ్రామ రహదారి సరిగ్గా లేక గుర్లపల్లి గ్రామప్రజలు, విద్యార్థులు మక్తల్‌కు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికిరోడ్డు అధ్వానంగా మారింది. గుర్లపల్లి రోడ్డు వెంటనే బాగుచేయాలి. అధికారులను గుర్లపల్లి గ్రామ యువకులు కోరుకోవడం జరిగింది.

## శిథిలావస్థలో ఉన్న కోట బురుజు పరిశీలన



శిథిలావస్థలో ఉన్న కోట బురుజును పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్‌నగర్ పాత కాలనీలో బొడ్రాయి దేవతకు సమీపంలో ఉన్న ప్రమాద భరితంగా శిథిలావస్థలో ఉన్న కోట బురుజును సోమవారం తహసీల్దార్ ఇబ్రహీం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఇబ్రహీం మాట్లాడుతూగత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కోట బురుజు మట్టి గడ్డలు రాలడం, కోటపై పిచ్చి చెట్లు ఏపుగా పెరిగి ప్రమాద భరితంగా ఉండటంతోసంబంధిత శాఖఅధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. కోట బురుజు చుట్టు ప్రక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాకపోకలు చేయకుండా జాగ్రత్తలు వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, షాన్‌వాజ్‌ఖాన్, భాస్కర్‌రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, ముత్యాలు, రమాకాంత్‌రెడ్డి, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## 5న జిల్లా ఆసుపత్రిలోని పాత సామాన్లకు వేలం

**గద్వాల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ నందు పాత ఇనుప సామాన్లు, పాత మంచాలు, టేబుల్స్, కుర్చీలు, హాస్పిటల్ ఇతర పరికరాలు ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వేలం వేయనున్నట్లు జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వినోద్‌కుమార్ తెలిపారు. ఈ వేలంలో పాల్గొనేవారు 1000/-రూపాయలు డిపాజిట్ చేసి పాల్గొనవలసిందిగా తెలిపారు.

## నీలకంఠస్వామి ఆలయంలో పూజలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త:** పట్టణంలోని నీలకంఠస్వామి ఆలయంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా సోమవారం కురిహిణిశెట్టి జాండ్ర సమాజం ఆధ్వర్యంలో ఆలయ కమిటి ఉపాధ్యక్షులు, రత్నమాల బాలరాజ్ బందిగిఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, అష్టోత్తర నియమావళి, పుష్పాలంకరణ, నైవేద్యం మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణతో పాటు అంతకు ముందు వినాయక సుబ్రహ్మణ్యస్వామి మూల విరాట్ విగ్రహాలకు పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు చంద్రశేఖర్, బందిగి నర్సింలు, చంద్రకాంత్, సాయికుమార్, ప్రశాంత్ మహిళలు పాల్గొన్నారు.



## దేవబండ వాగును పరిశీలించిన ఎమ్మెల్యే

**అయిజ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని దేవబండ వాగుపై నిర్మించిన తాత్కలిక మట్టి రోడ్డు కోతకు గురై ప్రయాణానికి ఇబ్బందిగా మారిందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏక్లాస్ పురం నర్సింహారెడ్డి, దేవబండ గ్రామస్తులు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే విజయుడు సోమవారం సాయంత్రం వాగును సందర్శించి గ్రామస్తులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, రాకపోకలకు అంతరాయంకలుగుతుందని ఎమ్మెల్యే వారు విన్నవించారు. సిమెంటు పైపులు వేయించి, రోడ్డు కోతకు గురికాకుండా వర్షంనీరు వాగులోకి వెళ్లేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాననిహామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటఅయిజ ఇంచార్జి వావిలాల రంగారెడ్డి, పుల్లూరు రఘురెడ్డి, వీరేష్, నాగేష్, లెనిన్ బాబు, అశోక్, శివ, బిఆర్ఎస్ నాయకులు, ఏక్లాస్ పురం దేవబండ ప్రజలు ఉన్నారు.



## నేరళ్లపల్లిలో ఎమ్మెల్యే జల పూజలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని తిమ్మాజిపేట మండలం నేరళ్లపల్లి గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు అలుగు పారుతుండటంతో సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అక్కడికి చేరుకొని జలాభి పూజలు నిర్వహించారు. అనంతరం పంట నీట మునిగిన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ప్రకృతి విలయతాండవం చేయడంవల్ల కొంత నష్టం వాటిల్లిందని, అధికారులు వెంటనే నివేధికలు తయారు చేసి బాధితుల వివరాలతో అందించాలని కోరారు. రైతులు మనోధైర్యం కోల్పోవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



నేరళ్లపల్లి వద్ద జలాభిపూజలు చేస్తున్న ఎమ్మెల్యే

## ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి

**◆ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 02 ప్రభాత వార్త :** ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యామోతినగర్‌లోని లోతట్టు ప్రాంతాలను సోమవారం ఉదయం మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింలుతో కలిసి పరిశీలించారు. దొడ్డలోనిపల్లి చెరువు, తెట్ల చెరువులు అలుగుపారి న్యామోతినగర్‌లోని లోతట్టు ప్రాంతాల్లో అలుగు ద్వారా వచ్చే నీరు ఇండ్లలోకి వస్తుందని ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాలనీ ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాలనీలో డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్‌ను ఆదేశించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ తగు చర్యలుచేపట్టాలని, డ్రైనేజీలలో చెత్తను వెంటనే తొలగించి దోమల మందు పిచికారి చేయాలని ఆదేశించారు. పట్టణంలోని న్యామోతినగర్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జిని పరిశీలించారు. ఎమ్మెల్యే గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైల్వే బ్రిడ్జిని పరిశీలించారు. ఎమ్మెల్యే గత మూడు రోజు లుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైల్వే బ్రిడ్జి కింద నిలిచిన నీటితో ప్రజలకు అసౌకర్యంగా ఉందని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మోటార్లు బిగించి నిలిచిన నీటిని తోడి వేయాలని మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్‌కు సూచిం చారు. కార్యక్రమంలో నాయకులు సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, రాములుయాదవ్, శివప్రసాద్‌రెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

## గోపన్నపల్లె కాజ్‌వే కల్వర్టును పరిశీలించినఎమ్మెల్యే

**భూత్పూర్, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం తుఫాన్‌గా మారి గడచిన మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లా అంతటా చెర్వులు, కుంటలు, చెక్‌డ్యాంలు నిండు కుండల్ని తలపిస్తున్నాయి. చెర్వులు, చెక్‌డ్యాంలు నిండి అలుగులు పారు తున్నాయి. ఎడతెరిపిలేని వర్షం వల్ల అక్కడక్కడా చెర్వులకు గండ్లేర్పడాయి. రోడ్లు తెగి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని ఊరగుంట చెర్వు, నాందారి చెర్వు, కతాల్‌ఖాన్ చెర్వు, కోమటికుంట చెర్వు, కత్వలు అలుగులు పారుతున్నాయి. మండలంలోని వెల్కిచర్ల మద్దిగట్ల చెర్వులు నిండి ప్రమాదభరితంగా మారడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఇక్కడికి చేరుకుని తూములు తెరిపించారు. పోతులమడుగు-గోపన్నపల్లెల మధ్య ఉన్న కాజ్‌వే కల్వర్టుపై వరదనీరు ఎక్కి పారుతుండడంతో రెండు గ్రామాల ప్రజలు, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది.

**కల్వర్టును సందర్శించిన ఎమ్మెల్యే జీఎంఆర్..** వరద ప్రభావం వల్ల గోపన్నపల్లెకు వెళ్లే కల్వర్టు రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడిందని తెలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సోమ వారం గోపన్నపల్లె కల్వర్టును సందర్శించి వరద నీరు కల్వర్టును ఎక్కి పారుతండడం గమనించి, గ్రామస్థులకు తాగునీటి, రేషన్‌కు ఇబ్బంధి లేకుండా చూడాలని సంబంధిత అధికారుల్ని ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణానికి అంచనా వేసి వెంటనే ప్రపోజల్స్ పంపాలని సంబంధిత మండల పంచాయతీ రాజ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డితో పాటు నాయకులు బోరింగ్‌నర్సింహులు, హరియా నాయక్, లిక్కి విజయ్ గౌడ్, గడ్డం ఎల్లప్ప, బజారు పరుశురాం ఉన్నారు.



గోపన్నపల్లె కల్వర్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి

### అలుగు పారుతున్న కొండారెడ్డిపల్లి చెరువు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న వర్షాలకు నారాయణపేట కొండరెడ్డిపల్లి చెరువు అలుగు పారడంతో పారుతున్న అలుగు చూసేందుకు పేట ప్రజలు, దామరగిద్ద వైపు వెళ్తున్న ప్రతి ఒక్కరు చెరువు చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. జనాల రద్దీ ఎక్కువ కావడంతో పోలీస్ సిబ్బంది బాధ్యత నిర్వహించి వచ్చిన వారిని నీళ్ల దగ్గరకు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. చెరువు నిండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.